ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ ప్రయాణీకులకి ఆటోలు కేటాయిస్తున్నాడు. అతను లేకపోతే ఆటోవాళ్ళు మీటర్ రేటుకి రాక బేరం ఆడుతూండటం మామూలే.

ఆ ముసలాయన పాపను ఓ ఆటోలో ఎక్కించి తను ఎక్కి చెప్పాడు ఆటో డ్రయివర్ కి.

"మౌలాలీ"

ఆటో స్టేషన్ ఆవరణలోంచి బయటకువచ్చాక ఆ పాపనల్లకళ్ళజోడు తీసి ఆయనవంక చూసి నవ్వి అడిగింది.

"ఎంత ఇవాళ కలెక్షను?"

ఆయన పాప అందించిన పది పర్సులని జేబులోంచి తీసి అందులోని డబ్బుతీసి లెక్కపెట్టి చెప్పాడు.

"నిన్న నాంపల్లి స్టేషనులో సంపాదనకన్నా ఎక్కువే. నాలుగువేల ఆరువందల ఏభై రెండు" చెప్పాడు.

పాప కుడిచేతిని తన చేతుల్లోకి తీసుకొని ఆనందంగా నొక్కాడు ఆ చేతిని.

ఆ పాప చందమామని తెరచి చదవసాగింది.

## గుప్తజ్ఞాన్

అర్ధరాత్రి–

నిశ్శబ్దం–

ఆ నిశబ్దాన్ని ఛేదిస్తూ రైలు చక్రాల లయ. ఫస్టుక్లాస్ కంపార్టుమెంటులో ఒంటరిగా ఆమె ఆమె ఏకాంతరితనాన్ని భంగపరుస్తూ అతను

ఒకరు మేక, ఒకరు పులి, ఒకరు కప్ప, ఇంకొకరు పాము ఇద్దరూ ఒకరి కొకరు కొత్తవాళ్ళు.

ఆ అమ్మాయి ఎంతో అందమైంది ఆ అందాన్ని ప్రస్ఫుటంచేసే బిగుతు దుసులు వయసు పదేనిమిది. ఆ అబ్బాయి వయస్సు ఇరవై నాలుగు చాలా నెలలనుంచి స్త్రీ సుఖంకోసం అర్రులు చాస్తున్న సాహస వంతుడు.

అర్ధరాత్రి నిశ్శబ్దం ఒంటరితనం. అవకాశం ఆశ కోరిక తపన. సాహసం. అందం రైలు మరో మూప్పావుగంటదాకా ఆగదు. ఆ అందాన్ని చూస్తూ గుటకలు మ్రింగుతూ కూర్చోలేడా సాహస యువకుడు.

కుదురుగా, దీక్షగా వుత్తరం వ్రాసుకుంటున్న ఆ అమ్మాయి మధ్యలో దాన్ని ఆపి కాగితాన్ని మడిచి ఫిలిం ఫేర్‌లో వుంచి, లేచి కేబిన్‌లోంచి టాయ్‌లెట్ వైపు నడిచింది.

అబ్బ! నడుస్తూంటే ఎన్ని వంపులు!!

ఎవరికి? ఆ వుత్తరం తండ్రికా? భర్తకా? ప్రియుడికా? స్నేహితు రాలికా? కుతూహలం.

దాన్ని చదవడానికి ఫిలింఫేర్ అందుకొని మడిచిన కాగితం తీసి గబగబా చదివాడు అతను ఆత్రంగా.

డియర్ ఎల్_

ఎంత తియ్యని కలయిక! ఆ ఆరుగంటల అనుభవం నా గుండెలో వుంది మళ్ళీ ఎప్పుడు? ఎక్కడ? నాకు నువ్వు కావాలి.

నువు వుత్త స్కౌండ్రల్‌వి ఆ అనుభూతితోపాటు అసహ్యమయిన మరొకదాన్ని అందించావ్. డాక్టరు దగ్గరికి వెళ్ళాను అనుమానము కలిగి సిఫిలిస్‌ట అంటే ఏమిటో వివరంగా చెప్పి, కోర్సు ఆఫ్ ఇంజక్షన్స్ వాడా లన్నాడు.

ఇది రైల్లో వ్రాస్తున్నాను. కోరిక చంపేస్తుంది నా ఎదురుగా ఓ అందమైన యువకుడు....

అక్కడికి ఆపివేయబడి వుంది.

ఆ యువకుడి గుండె దడదడలాడింది. భయంతో కుంచించుకు పోయాడు. సిఫిలిస్ గుడ్ గాడ్, ఎంత భయంకరమైన వ్యాధి!?!

వాటిని యథాప్రకారం వుంచాడు.

ఆ అమ్మాయి తిరిగివచ్చి, అతనివంక చూసి అలటకగా నవ్వి మళ్ళీ వుత్తరములో మునిగిపోయింది అతని కోరిక అణగి పోయింది.

రైలు ఆగింది తర్వాత ఆ అమ్మాయి ఏర్‌బేగ్‌తో రైలు దిగింది గర్వంగా. ఆ వుత్తరాన్ని ఆ యువకుడి మీదకు విసిరి గేటువైపు నడిచింది ఆ యువకుడు ఆ వుత్తరాన్ని, సంభ్రమంగా అందుకొని చదివాడు. దాంట్లో ఆ తర్వాత ఇలా వుంది.

"నువు చదవాలనే ఈ వుత్తరం వదలి బయటకు వెళ్ళాను. నాకు సిఫిలిస్ అనే సుఖవ్యాధి వుందనే భ్రమతో నన్నేంచేయలేదు నీవు. నా ఎత్తు పారింది నిజానికి నేనింకా కన్యనే. నాకే వ్యాధీలేదు నాప్రాణాలమీద పందెం కావాలంటే"

# ప్రియ బాంధవి

"మా అమ్మాయి కనబడటంలేదు" చెప్పింది ఆవిడ. డిటెక్టివ్ ఇన స్పెక్టర్ ఇంద్రనీల్ ఆ దంపతుల వేపు పరిశీలనగా చూశాడు. ఆయన వయస్సు యాభై దాటుతూండొచ్చని, ఆవిడ వయస్సు నలభై మూడు ఉండవచ్చని అంచనా వేసుకున్నాడు మనస్సులో.

"ఎప్పటినించి?" అడిగాడు.

"నిన్న ఉదయం నించి" చెప్పాడాయన.

ఇద్దరి మొహాల్లో ఆవేదన కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది.

"పూర్తిగా చెప్పండి"